**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేదీ : 06 మార్చి, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా !**

**విషయం : ఆర్టీసికి బడ్జెట్‌లో 1500 కోట్లు నిధులు కేటాయించాలని కోరుతూ...**

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఎపిఎస్ఆర్టీసి) రాష్ట్రం విడిపోయిన తరువాత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ పన్నుల విధానం, ప్రైవేటు బస్సుల అక్రమ రవాణా ఆర్టీసిని ఆర్థికంగా నష్టాలపాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా సంస్థ కోలుకోవడానికి అవసరమైన నిధుల్ని బడ్జెట్‌లో కేటాయించాలి.

2017–18 బడ్జెట్‌లో కేరళ ప్రభుత్వం కెఎస్ఆర్టీసిని ఆర్థికంగా ఆదుకోవడానికి రూ. 1,000 కోట్లు బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. రానున్న రెండేళ్ళకు సాలీనా రూ. 1,000 కోట్లు చొప్పున కేటాయిస్తున్నట్లు కేరళ ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. కేరళ ఆర్టీసి ఉద్యోగుల పింఛను చెల్లింపులకోసం 50% రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటునిస్తుందని కేఎస్ఆర్టీసికి హామీ ఇచ్చారు. ఆర్టీసి ప్రజా రవాణా సంస్థగా నిలదొక్కుకునే దానికి ప్రభుత్వ విధానం ఉండాలి.

అనేక సందర్భాలలో మీరు, రవాణా శాఖామాత్యులు ఆర్టీసిని ఆదుకుంటామని పేర్కొన్నారు. ఆర్టీసి కార్మిక సంఘాలు కోరుతున్నట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో

(1) రూ. 1,500 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయాలని,

(2) ప్రైవేటు బస్సుల అక్రమ రవాణా అరికట్టడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని,

(3) 5 సంవత్సరాలపాటు ఆర్టీసికి టాక్స్ హాలిడే ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి